# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

## జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాల న్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 20 మే 2025 పేజీలు : 8







## త్రివేణి సంగమం

# అద్భుత క్షేత్రం కాళేశ్వరం





### -మంత్రి సంజయ్

చురకలు ప్రతినిధి కమాన్పూర్ (కాలేశ్వరం పుష్కర ఘాట్ )మే 19 : కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ద రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కర ఏర్పాట్లపై లేదని విమర్శించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని సోమవారం

-2లో

## ప్రజావాణి దరఖాస్తులను

# ప్రాధాన్యతతో పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత,ఆర్డీఓలు మధు సుధన్,జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 19 :** గతంలో ఇసుక అక్రమ రవాణా చేసి కేసులు నమోదైన చేగూర్తి, దుర్శేడ్ గ్రామాలకు చెందిన నలుగురిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచినట్లు కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తు పై బైండోవర్ చేశామని చెప్పారు. గతంలో కేసులు నమోదైన, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వివిధ వాహనాలకు చెందిన యజమానులు, డ్రైవర్లను బైండోవర్

-2లో

## జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ బదిలీ

### జగిత్యాల డిఎస్పీగా ఎన్. వెంకటస్వామి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19:** జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జగిత్యాల డిఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రఘు చందర్ ను ఇంటలిజెన్స్ డిఎస్పీగా బదిలీ చేశారు. కాగా జగిత్యాల డిఎస్పీగా ఎన్.వెంకటస్వామి నియమితులయ్యారు.



ఎన్.వెంకటస్వామి రామగుండం సిసిఎస్ ఏసీపీగా, కరీంనగర్ టౌన్ ఏసీపీగా అదనపు బాధ్యతలు చేపడుతుండగా ఆయనను జగిత్యాల డిఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## కొండగట్టు బ్యారేజ్ పనులను

# వెంటనే పునరుద్దరించాలి

- భక్తుల నీటి కొరత తీర్చేందుకే వరద కాలువ
- కొండగట్టుకు లిఫ్ట్ పనులు రద్దు చేయడం సరికాదు
- కొండగట్టు అభివృద్ధికి బాటలు వేసినం... ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలి
- మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** కొండగట్టు దేవస్థానంలో నీటి కొరతను తొలగించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వరద కాలువ నుండి ఏర్పాటు చేసిన లిఫ్ట్ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని మాజీ ఎంపీ, ప్రణాళికా సంఘం రాష్ట్ర మాజీ చైర్మెన్ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామిని కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు బోయినిపెల్లి వినోద్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల జడ్పీ మాజీ చైర్పర్సన్లు తుల ఉమ, దావ వసంతలతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం మాజీ ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ కొండగట్టు అంజనేయ స్వామిని దర్శించుకునేందుకు

-2లో

## మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక మే 19 :** వీణవంక మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన రేపాల ప్రశాంత్ కుటుంబ సభ్యులతో పాటు పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు.మృతి గల కారణాలను కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. వీరి వెంట నీల కుమారస్వామి, వోరం భానుచందర్, తాళ్ల పెల్లి మహేష్ గౌడ్, వోరం క్రాంతి, నీల శ్రీకాంత్, బిక్షపతి తదితరులున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి నవగ్రహ ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో సోమవారం ఆంజనేయ స్వామి నవగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం అవాహిత, మండల నిత్య పూజ, హవనము, గరథ సంస్కారము, యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,విగ్రహ ప్రతిష్ట, టిలక ధారణం, ఆశీర్వచనం, బ్రాహ్మణ రుత్విక్ సన్మానము, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాగా ఉదయం నుండి భక్తులు భారీ ఎత్తున హాజరై పూజ నిర్వహించారు. శ్రీరామచంద్రస్వామి ఆంజనేయ స్వామి వద్ద పూజలు నిర్వహించారు. అలాగే స్వామి ఆలయం వద్ద 16 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో కలవచర్ల ప్రశాంత్ నగర్ మారుతి నగర్ నుండి భక్తులు భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు.

## రోడ్లపై ధాన్యం ఎండబెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు



**చురకలు విలేఖరి వీణవంక మే 19 :** గ్రామాల్లో రోడ్లపై ధాన్యం, విత్తనాల ఎండబెట్టిన రైతులపై చర్యలు,నోటీసు అందజేసిన శిక్షణ ఎస్ఐ సాయి కృష్ణ సోమవారం మండలంలోని సంబంధిత గ్రామాల్లో ప్రధాన రహదారులపై ధాన్యం, విత్తనాలను ఎండబెట్టిన ఘటనలపై అధికారులు స్పందించారు. వెంటనే గ్రామాలను సందర్శించిన వారు, సంఘటన చోటు చేసుకున్న ప్రాంతాల్లో రైతులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజా రవాణాకు అడ్డంగా మారుతున్న రహదారులపై ధాన్యాన్ని ఎండబెట్టడం నిషిద్ధమని స్పష్టం చేస్తూ, 24 గంటల్లోపు తీసివేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన నోటీసులు ఇచ్చిన పోలీసులు.గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులను కూడా ఈ విషయంపై సమాచారం ఇచ్చి, గ్రామాల్లో మైక్ ద్వారా ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నోటీసుల ప్రతులను తహశీల్దార్ మండల అభివృద్ధి అధికారికి కూడా పంపించారు. కార్యక్రమంలో శిక్షణ ఎస్సై సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమం అద్భుత క్షేత్రం కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి...బండి సంజయ్‌కుమార్ దంపతులు దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... .కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మం ది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుత మైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు.సోమవారం మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ కి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు.అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు.సరస్వ తి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిం చాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 35 కోట్లు మాత్రమే కేటాయించి నట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 60 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరు కుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.

# కొండగట్టు బ్యారేజ్ పనులను వెంటనే పునరుద్ధరించాలి

**మొదటి పేజీ తరువాయి...** నలు దిక్కుల నుండి వచ్చే భక్త కోటికి నీటి ఇబ్బందులు ఎదురవ్వద్దనే ఉద్దేశ్యంతో కొండగట్టు గుట్ట దిగువన గల ఎస్సారెస్పీ వరద కాలువ నుండి నీటిని లిఫ్ట్ చేసి గుట్ట కింద గల బ్యారేజీని, బ్యారుజీ నుండి గుట్ట మీదికి నీటిని పంపింగ్ చేసేందుకు వీలుగా పథకాన్ని రూపొందించి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. కాని ప్రస్తుతం సదరు లిఫ్ట్ బ్యారుజీ పనులను రద్దు చేశారన్నారు. ఇదే విషయమై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడామన్నారు. ఎంతటి అభివృద్ధి జరుగాలన్నా ఒక ఆడుగు పడాలని, కొండగట్టు దేవస్థాన అభివృద్ధికి తమ వంతుగా కృషి చేశామని, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలన్నారు. దేశంలో ఎన్ని హన్మాన్ ఆలయాలు ఉన్నప్పటికీ కొండగట్టు ఆలయానికి విశేషమైన చరిత్ర ఉందన్నారు. కొండగట్టు ఆలయం మినహా మరే క్షేత్రానికి ఇలా లక్షలాది మంది భక్తులు తరలిరారని, ఇది ఒక మహిమాన్వత క్షేత్రమన్నారు. బేషజాలకు పోకుండా అభివృద్ధి పనులను కొనసాగించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు.

కొండగట్టు పై అసెంబ్లీ సాక్షిగా అసత్య ప్రచారం.

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.

కొండగట్టు దివ్యక్షేత్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా అసత్య ప్రచారం చేసిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. యాదాద్రి ఆలయ అభివృద్ధి తరహాలోనే కొండగట్టు దేవస్థాన అభివృద్ధి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 500 కోట్లు ప్రకటించారని, వంద కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు.

దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులను రద్దు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. దమ్ము ధైర్యం ఉంటే, కొండగట్టు అభివృద్ధిపై చిత్త శుద్ధి ఉంటే మాస్టర్ ప్లాన్ ప్రకారం నిధులు సమకూర్చి పనులు పూర్తి చేయాలన్నారు.

# ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్

**మొదటి పేజీ తరువాయి....**క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు అడుగంటుతున్నా యని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచిం చారు. అక్రమ రవాణాకు సం బంధిం చిన కేసులు నమోదు అయిన ట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగు తూ నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బం దులు ఎదుర్కొంటారనే సూచించారు.

## ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్

**మొదటి పేజీ తరువాయి....**చేసే పక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని చెప్పారు.


**ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు**

**కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి**

బుధవారం రోజున శుభం ప్రకాశ్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఆదేశానుసారం, ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ పి. లక్ష్మా రెడ్డి లు ఇసుక అక్రమ రవాణా– చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల

## జగిత్యాలలో గుప్తనిధుల కోసం తవ్వకాలు

**-పోలీసుల అదుపులో సదరు వ్యక్తులు**



**చురకలు ప్రతి నిధి, జగిత్యాల, మే 19:** జగిత్యాల జిల్లా కేంద్రంలో గుప్తనిధుల కోసం కొందరు వ్యక్తులు తవ్వకాలు చేపట్టడం కలకలం రేపింది. పట్టణంలోని గంజ్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం కొందరు వ్యక్తులు ఒ ఇంట్లో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్నారని సమాచారం రావడంతో పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సదరు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలి

**ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (19) :** వృత్యంతర శిక్షణ కార్య క్రమానికి హజరు కావలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల విధ్యదికారి బండారి మదు అన్నారు. సోమవారం ఎంఇఓ మాట్లాడుతూ మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో మంగళవారం నుండి 24 వరకు జరిగే ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి మండలంలో గల అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్ర మానికి వచ్చే ఉపాధ్యాయులు తప్పని సరిగా పాఠ్యపుస్తకాలు మరియు పాఠ్య ప్రణాళిక పుస్తకాలు వెంట తీసుకొని రావలని సూచించారు. ఈ శిక్షణ కార్య క్రమం హాజరు విషయంలో ఎవరికి ఎటువంటి మినహాయింపు ఉండదని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్య అభివృద్ధి పొందడంతోపాటు విద్యార్థులలో భాషా మరియు గణిత సంబంధిత మౌలిక అభ్యసన సామర్థ్యాల పెంపునకు తోడ్పడుతుందని ఎంఇఓ తెలియజేశారు.



# రాయితీపైన జీలుగు విత్తనాల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలలోని యామపుర్, ఇబ్రహింపట్నం సహకారసంఘం,అగ్రోస్ రైతు సేవకేంద్రం లలో సోమవారం 50% రాయితీ పైన జిలుగు విత్తనాల పంపిణీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ డిసిఎం ఎస్ డబ్బా, గోధుర్ కేంద్రలలో జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నయని కావలిసిన రైతులు పట్టదర్ పాస్బుక్ , ఆధార్ కార్డు జెరాక్స్ తీసుకుని తమ తమ ఎఇఓ వద్ద పర్మిట్ పొంది జిలుగు విత్తనాలు తీసుకోవాలని 30కేజీ జిలుగు బస్త పుర్తి ధర రుపాయలు 4174 సబ్సిడీ తో రైతు చెల్లించాల్సిన ధర రుపాయలు 2137 చెల్లిచలన్నారు. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని ఎఓ సుచించారు. పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సహకారసంఘం చైర్మన్ లు అంకతి రాజన్న,బద్దం గోపి, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఎఇఓలు వినోద్, సాగర్, రవళిక , సాయికృప,నాయకులు గుడ శ్రీకాంత్,పల్లె నాగేష్, సిఇఓలు మంత్రి సతిష్, నేమురి మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

**-ఆలయంలో హరహరమహదేవుని పున:ప్రతిష్ఠ**
**-యజ్ఞ పూర్ణహూతి చేసిన అర్చకులు**
**-ఆలయకమిటి ఆధ్వర్యంలో అన్నప్రసాదం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతి పురాతన హరహర మహదేవుని అలయంలో సోమవారం శివపార్వతుల కళ్యణం చౌట్ పల్లి వాస్తవులు కప్పగంతుల గంగప్రసాద్ దిక్షిత్ కరకమమలచే ఘణంగా జరిగింది. పాలరేవు గోదావరి నది తిరం లోని మహదేవుని అలయం అలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారం తో అలయ గర్భగుడి ముందు నుతన మండపం,అలయం లో అన్నపూర్ణ దేవి మాత నుతన విగ్రహం ,ఎకశిల ద్వజస్థంబ పున ప్రతిష్ట కార్యక్రమాలు అడంబరంగా నిర్వహించారు. ఆలయప్రాగణ లో యజ్ఞ పుర్ణహూతి చేశారు. అనతరం స్వామి వారి మండపం లో కళ్యాణ నిర్వహించారు. అలయకమిటి అధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ జరిగింది. భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు,గణేష్ శర్మ,అలయ అభివృద్ధి దాతలు,దేవలయకమిటీ,అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 19 :** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో జనుము, జీలుగు విత్తనాల కేంద్రాల ప్రారంభానికి వ్యవసాయ శాఖ అధికారులు ఆహ్వానించిన తాను రైతులకు మద్దతుగా ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు తెలిపారు. గత ఏడాది రూ. 1000కి ఒక బస్తా ఉంటే నేడు రూ.2000లకు పెంచడం దారుణమని, ధరలు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చేస్తున్న మాటలు ప్రకటనలకే పరిమితమవు తున్నాయని, ప్రభుత్వం స్పందించి పెంచిన ధరలను తగ్గించి రైతులకు అండగా నిలువాలని డిమాండ్ చేశారు.

## మందుబాబుకు 4 రోజులు జైలు శిక్ష

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 19 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్ఐ సతీష్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో వెలుగుమట్ల గ్రామానికి ఆళ్ళ రవీందర్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. రవీందర్ పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగా అతనికి 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అనంతరం గొల్లపల్లి ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుందని, దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు.

## కార్మికులకు బట్టల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 19 :** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ హమాలీ, చాటా, దడువాయి కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ మార్కెట్ యాడ్లు పనిచేసే కార్మికులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం బట్టలు పంపిణీ చేయడం జరిగిందని, కార్మికులు ఎండలో నిరసించి పోకుండా ప్రతి కార్మికులకు ఓఆర్ఎస్ పాకెట్లు ప్రతిరోజు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి , కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి, పాలకవర్గ సభ్యులు పుల్లూరి నవీన్, సంగు గంగాధర్, పుల్ల శేఖర్ గౌడ్, పిడుగు అమృతలాల్, అనిరెడ్డి రాజశేఖర్, గూగుల్లవత్ ప్రభాకర్ ,మానాల లింగారెడ్డి, ఆపరేటర్ సతీష్ , హమాలీ , చాటా దడ్వాయి కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై కలెక్టర్‌కు పిర్యాదు చేసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 19 :** మెట్ పల్లి - కమ్మర్ పల్లి జాతీయ రహదారిపై మేడిపల్లి గ్రామా శివారులో రాత్రింబవళ్లు అక్రమంగా మట్టి తరలిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొందరు లూటీ చేస్తున్న విషయాన్నీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ని కలిసి పిర్యాదు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్. తక్షణమే మైనింగ్ ఆపి ప్రజల సంపదను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే అక్రమార్కులు C/O అని.... ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తే కాంగ్రెస్ నాయకులకు లాభం... బీఆర్ఎస్ గెలుస్తే ప్రజలకు లాభమని ముందే చెప్పం అని గుర్తుచేశారు.

## డాక్టర్ గంగసాగర్‌కి సన్మానం



**చురుకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 19 :** మెట్ పల్లి ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్ గా నియమితులైన శ ఐఎంఏ మెట్పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ని సన్మానించిన సందర్భంగా మెట్పల్లి మండల రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భం గా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన వైద్య సేవలకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగిరాజ మల్లయ్య, మండల అధ్యక్షులు బండి శంకర్, ఉపాధ్యక్షులు పులి సంజీవ్, కోశాధికారి చేపూరి కాసా గౌడ్, కమిటీ సభ్యులు పూసాల శ్రీనివాస్ సదానందం సత్యనారాయణ, ఉపేంద్ర గారు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** జగిత్యాల జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. ఈనెల 22 నుండి 25 వరకు జరిగే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలపై సోమవారం వివిధ శాఖల అధికారులతో సోమవారం అదనపు కలెక్టర్ బిఎస్. లత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు వివిధ శాఖల అధికారులు అందించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్ష కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షలు సిసి కెమెరాల నిఘా నేతృత్వంలో జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అనారోగ్య సమస్య వస్తే తక్షణమే వారికి చికిత్స అందించేలా వైద్యశాఖ సిబ్బంది ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. కళాశాలల్లో ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఫైర్ అధికారులు కళాశాలల యజమాన్యలకు సూచనలు చేయాలన్నారు. పరీక్షలు రాయడానికి గ్రామాల నుండి విద్యార్థులు వస్తారని వారికి ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆర్టిసి అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు, ఇంటర్ పరీక్షల కన్వీనర్ బి.నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణం



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 19 :**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహో త్సవం కన్నుల పండుగ జరిగింది. గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. రాయికల్ మండలంతో పాటు జగి త్యాల్, సారంగాపూర్,మేడిపల్లి మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఎంబారి వెంకట్ రెడ్డి ఆలయానికి వచ్చే భక్తులకు ఆటో సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలే అరుణ,బాలే రాజేష్ బాబు మనీషా,ఫాక్స్ చైర్మన్ రాజలింగం,మాజీ సర్పంచ్ లు బాలె శోభారాణి, అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బాలే చంద్రశేఖర్, మోర విజయలక్ష్మి వెంకటేష్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్ మళ్ళీ బిఆర్ఎస్‌దే

**-కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 19 :** భవిష్యత్ మళ్ళీ బిఆర్ఎస్ దేనని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి బృందావనం రిసార్ట్ లో సోమవారం తాజా మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీయే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని, మళ్ళీ కేసీఆర్ యే ముఖ్యమంత్రి అవుతారన్నారు.బిఆర్ఎస్ సర్కారు గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమం అభివృద్ధి ప్రతి గ్రామంలో గుర్తు చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావా వసంత, తుల ఉమా, కొడిమ్యాల, మల్యాల మాజీ జడ్పిటిసిలు పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ పోలు రాజేందర్, కొత్తూరి స్వామి, బండపల్లి అంజన్ కుమార్, కాయిత రాజు, లింగాగౌడ్, ఏగుర్ల తిరుపతి గరిగంటి మల్లేశం బొడ్డురమేష్, నరేష్,రొడ్డ శరత్,సురభి సాగర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడులు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 19 :** కళ్యాణ లక్ష్మీ పెద్దింటి ఆడబిడ్డలకు వరం అంటూ ప్రపంచంలోనే రైతులకు పెట్టుబడులు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కొనియాడారు. సోమవారం మెట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో పట్టణ మరియు మండలానికి చెందిన 12,614,616 రూపాయల విలువగల 126 కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే రైతులకు పెట్టుబడులు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ మహేశ్వర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విప్‌ను కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 19 :** ధర్మపురి మండల నూతన పిఎంపి, ఆర్ఎంపి నూతన కార్యవర్గం సోమవారం అధ్యక్షుడు వేముల నరేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని విప్ అడ్లూరి లక్ష్మణ్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంనూతన కార్యవర్గ సభ్యులు విప్ అడ్లూరిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సిఎంపి, ఆర్ఎంపిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానాను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్రంలో 24వేల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం రాగిజావ అందించడానికి ఎంఓయూకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 19 :** వెల్గటూర్ మండలంలోని జగదేవుపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి కుమారుడుసాయికిరణ్ రెడ్డి స్వాతిల వివాహం సోమవారం జగిత్యాలలో జరుగగా, నవవధువరులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశీర్వదించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ నాయకులు, పలు ప్రజాప్రతినిధులున్నారు.

## అంజన్నను దర్శించుకున్న మాజీ ఎంపి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని సోమవారం కరీంనగర్ మాజీ ఎంపి బోయిని పెల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ జడ్పీ చైర్పర్సన్లు తుల ఉమ, దావ వసంత సురేష్ లు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వీరిని ఆశీర్వదించి తీర్ద ప్రసాదాలు అందించారు. ఈ కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం...చేయూతనిద్దాం...

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, మే 19 :** ఆపదలో ఉన్న వారిని ఆదుకుని వారికి చేయూతనిద్దామని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు.కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లె గ్రామానికి చెందిన ముక్కెర లక్ష్మి – వెంకటేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె వైష్ణవి డిగ్రీ చదువుతుంది. ఆమే ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆమే వైద్య సహాయం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ వారిని సంప్రదించి తమ కుమార్తె వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో రూ, 1,04,000లు జమ చేశారు.ఈ డబ్బులను సోమవారం ఎస్.ఐ కొట్టె ప్రసాద్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా సదరు బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా అందజేయించారు.వైష్ణవి గత కొద్దీ రోజుల క్రితం లివర్ సమస్య తో అనారోగ్యానికి గురైంది.ఆమే వైద్య



చికిత్స కోసం రూ, 6 లక్షలకు పైగానే ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు.ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తమవంతుగా ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం చేసే వారు బాధిత వైష్ణవి కుటుంబానికి అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్ ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు మచ్చగిరి రాము తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.. హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఒక బృందంగా ఏర్పాటై.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ.. అండగా నిలుస్తూ వస్తుండడం అభినందనీయమని కొనియాడారు. సామాజిక సేవ దృక్పథంతో ఏర్పడిన హెల్పింగ్ హ్యాండ్స్ ఎందరో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ.. భరోసాను కల్పిస్తున్నారన్నారు. ఇది ఎంతో శుభ పరిణామమని,ఇదే స్ఫూర్తితో.. ఇక ముందు కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ.. ఇంకేందరో ఆపదలో ఉన్న పేద బాధిత కుటుంబాలకు అండగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా ఒక మంచి సేవ దృక్పథంతో ముందుకు సాగుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ మాట్లాడుతూ..సాయం అందించిన ప్రతీ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులందరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ముందు ముందు అందరి సహకారం ఇలాగే ఉండాలని,మరిన్ని మంచి కార్యక్రమాలు అందరం కలిసి చేయాలని, అందుకు ఎల్లప్పుడూ సభ్యులు అందరు సంపూర్ణ సహకారం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. బండ సాయి శంకర్, నారగోని సతీష్ , జబ్బార్ ఖాన్, గాదె బాలు ఇనగంటి రోహిత్ రావు,సాన రామకృష్ణారెడ్డి, మచ్చగిరి రాము, పిల్లి రాజు, మెడగోని విజయ్, మల్యాల విజయ్, గీసగోని శ్రీనివాస్,సయ్యద్ జాకీర్, మెహరాజ్ ఖాన్,మల్యాల రమేష్, మల్యాల నరేష్, నారగోని ప్రశాంత్, పిట్టల తిరుపతి, మెడగోని శేఖర్ ,సయ్యద్ నజీబ్,Md అజ్హర్, , జంగపల్లి రాజేశం, దోనికేనా విజయ్, కొలేటి మహేష్,సాన సురేష్, కుసుమ శ్యామ్ ,గుజ్జ రణధీర్, ఆయిలీ వినయ్, చిగురు రవీందర్,సంద వంశీ, చొప్పరి సది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె గ్రామంలో సోమవారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కమాన్ పూర్ కు చెందిన వేద పండితులు గడియారం సత్యనారాయణ శర్మ గడియారం మనోజ్ శర్మ గడియారం వేదుశర్మల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది.వేద పండితుల మంత్రోచ్చాలా మధ్య అమ్మవారిని ఆలయంలో ప్రతిష్ట చేశారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, మరియు నిత్య పూజ మూల మంత్ర భవనములు, మంత్ర ప్రతిష్టాపన శాంతి హెూమము నిర్వహించారు.ఉద్వాసన బ్రాహ్మణ ఆశీర్వచనము తీర్థ ప్రసాదర వితరణ నిర్వహించారు. అలాగే పిల్లి పల్లె చెందిన ముదిరాజ్ మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి వద్ద పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని పంటలు సమృద్ధిగా పండాలని అమ్మ వారిని వేడుకున్నారు. సోమవారంతో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయింది. మళ్లీ జూన్ 1 నుండి 5వ తేదీ వరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



నూతన ఆలయం నిర్మించడంతో ఈ ప్రాంతానికి శోభ సంతరించుకుంది. అలాగే రెండు రోజులపాటు ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించగా పిల్లి పల్లెలో పండుగ వాతావరణం ఎలా ఉంది. ఈ ఉత్సవాలకు గాను పట్టణ ప్రాంతాల నుండి పిల్లి పల్లె గ్రామస్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 19 :** దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.కరీంనగర్ ముఖరంపుర లోని భవిత సెంటర్ ను సోమవారం సందర్శించారు. ఇక్కడ పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలని అన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే



గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు.రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు.ఫిజియోథెర పిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు.జిల్లాలోని హుజురాబాద్,చొప్పదండి,మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలని అన్నారు.భవిత సెంటర్ల లో వాల్ పెయింటింగ్స్,ప్లేవే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి జూన్ 1 నుండి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ ఇన్చార్జి ఎంపిఓగా శంకర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** కమాన్ పూర్ మండల ఇన్చార్జి మండల పంచాయతీ అధి కారి గా అంబటి శంకర్ ను నియమిస్తూ ఎంపీడీవో గంగాల లలితాదేవి ఉత్తర్వులను జారీ చేశారు. ఇక్కడ మండల పంచాయతీ అధికారిగా పని చేసిన కాటం భాస్కర్ ఈనెల 7న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. ఆయన వెళ్ళిన తర్వాత ఎవరిని కేటాయించక పోవడంతో జూలపల్లి గ్రామ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న అంబటి శంకర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నుండి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని ఎంపీడీవో తెలిపారు.

## హనుమాన్ మాలధారుల రథం ఊరేగింపు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ విరమణ రథయాత్ర సోమవారం చేయడం జరిగింది. హనుమాన్ 41, 21,11 మాల వేసుకున్న స్వాములు శ్రీరామ నామ జపంతో కమాన్ పూర్ మండల కేంద్రాల్లోని పురవీధుల గుండా తిరుగుతూ శోభాయమానంగా శోభయాత్ర చేయడం జరిగింది. వీరు వివిధ హనుమాన్ మరియు ఆదివారహస్వామి ఆలయాల్లో మాలాధారణ ధరించి అందులోనే ఉంటూ నిత్యం పూజలు చేసి రామనామ స్మరణతో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగపల్లి అజయ్, చిర్ర సత్యం, దేవు నూరి చంద్రమౌళి, సుద్దాల కృష్ణమూర్తి, పొన్నం రాజు, బుర్ర రాజు, కొమ్ము శ్రీనివాస్, గుంపుల స్వామి, జంగపల్లి నాగరాజు, కాడి పేల్లి సుమన్, కమ్మగాని అనిల్ ,తాటికొండ లింగాచారి, చెన్నోజు చంద్రశేఖర్, నగునూరి అనిల్ గెల్లు లింగయ్య తదితరులు మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.అలాగే చిన్నారి బుర్ర సాయి నిశాంత్ స్వామి శోభయాత్రలో భాగంగా కమాన్ పూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి వేషధారణ వేసి అందరిని ఆకర్షించారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ దాతలకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** పెద్దమ్మ తల్లి విగ్రహం తో పుస్తెలతాడు మట్టెలు అందజేసిన విగ్రహ దాతలు పిల్లి శంకర్ జయశ్రీ దంపతులను సోమవారం పెద్దమ్మ గుడి ఆలయంలో ఘనంగా సన్మానించారు.కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్టింప చేసిన పెద్దమ్మ తల్లి విగ్రహాని పిల్లి పల్లెకు చెందిన హైదరాబాదులో నివాసముండే పిల్లి శంకర్-జయశ్రీ దంపతులు మరియు చిదురాల రాకేష్- పావని దంపతులు అందజేశారు. 1,10,000ఒక లక్ష పదివేల రూపాయలతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారు. మరో 50 వేల రూపాయల తో అమ్మవారి బంగారి పుస్తెలు మట్టెలు చేయించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కన్న ఊరు పై మమకారంతో తమ కుల బాంధవులైన ముదిరాజులు పెద్దమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టి తన వంతుగా సహాయం చేయాలని కోరగా తాను పెద్దమ్మతల్లి విగ్రహాన్ని మరియు పుస్తెలతాడు మట్టెలు ఇచ్చేందుకు ముందుకు వచ్చానని ఇచ్చిన మాట ప్రకారం పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని అందజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పిల్లి శేఖర్, పిల్లి రాజు, పిట్టల తిరుపతి, పిల్లి మల్లయ్య, ఊదరికంకయ్య చొప్పరి సది, మబ్బు సదయ్య, మబ్బు శంకరి, పిట్టల బాలు, పిల్లి ఓదేలు, ఈర్ల రాజలింగు, రాచకొండ శ్యామ్ ,తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి మించిన జ్ఞానవంతమైన జీవి ఏదిలేదు

**-సిరిసిల్ల సివిల్ కోర్టు ఏజిపి వకీల్ పసుల కృష్ణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 19 :** ఈ సృష్టిలో మనిషికి మించిన జ్ఞానవంతమైన జీవి ఏదిలేదని మనిషిలోని మెదడంత గొప్ప అవయం ఏది లేదన్నారు మెదడు అంటే జ్ఞానానికి ప్రతీక అని సిరిసిల్ల సివిల్ కోర్టు ఏజిపి పసుల కృష్ణ అన్నారు.పదవ తరగతి ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిళ్ళ లింగం గౌడ్ అభినందన సన్మానసభ ఆదివారం నిర్వహించారు.ఈ సభకు గౌడ సంఘం జిల్లా నాయకులు గంట వెంకటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు.అనంతరం ఏజీపీ పసుల కృష్ణ మాట్లాడుతూ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో ఎల్లారెడ్డిపేట మండలంలోని విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారన్నారు.జ్ఞానం అనేది విశ్వవ్యాప్తం ఒక కులానికో ఒక మతానికో కోలమానికం కాదన్నారు.ఆ సొత్తు కేవలం ప్రతిభావంతుడైన విద్యార్థిదేనన్నారు,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అంటే మ్యాన్ ఆఫ్ దిమిసేల్ అని ఆయన గుర్తు చేశారు.ఈరోజు ఉన్న పిల్లలే భవిష్యత్ తరాలకు ఈ దేశానికి భవిష్యత్తు నిచ్చే వారన్నారు.అట్లాంటి వారసత్వాన్ని ఇప్పుడిప్పుడే ఆత్మీయ సన్మాన సభలో సన్మానం పొందుతున్న విద్యార్థులు పునికి పుచ్చుకుంటున్నారన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,ఎంపి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి ఆత్మీయ సన్మాన సభ నిర్వహకులు పందిళ్ల లింగం గౌడు,సీనియర్ జర్నలిస్టులు బండారి బాల్రెడ్డి ఎదురుగట్ల ముత్తయ్య గౌడ్, ఓగ్గు బాలరాజు యాదవ్ నాయకులు నంది కిషన్, గడ్డం జితేందర్,గౌడ సంఘంమండల అధ్యక్షులు గంట కార్తీగౌడ్లు పాల్గొని వారు ప్రసంగించారు.తల్లిదండ్రుల నమ్మకాలను వమ్ము చేయకుండా మంచి లక్ష్యాన్ని ఎంచుకోని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు.పదవ తరగతిలో ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వారిని ప్రోత్సాహించిన వారి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సమాజంలో గౌరవిస్తే వారు ఇంకా ముందుకెళ్తారని వారిని చూసి మరి కొందరు స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ ఫలితాలను సాధిస్తారన్నారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు,శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినందుకు వారికి వారిని ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని వక్తలు అభినందించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిళ్ళ లింగం గౌడ్ కు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న వక్తలు గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.పందిళ్ళ లింగం గౌడు తన సొంత ఖర్చులను వెచ్చించి పదోతరగతిలో, ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులకు శాలువాలు కప్పి మెమోటోలను లింగం గౌడ్ తో పాటు పాల్గొన్న వ్యక్తలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి లతీఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు , చింతకింది బాలరాజ్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పందిర్ల పర్శరాములు గౌడ్ , ఎలగందుల నర్సింలు , ఏఎంసి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చా గౌడు నాగుల ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

**-ఫీవర్ సర్వే సక్రమంగా చేపట్టాలి**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**-కంచర్లలో జ్వరంతో బాధపడుతున్న వారి ఇంటికి వెళ్లిన కలెక్టర్, వైద్య బృందం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట , మే 19 :** వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం పర్యటించారు.గ్రామంలోని పలువురు జ్వరంతో బాధపడుతుండగా, వారి ఇంటికి వైద్య బృందంతో కలిసి కలెక్టర్ వెళ్లి వివరాలు అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ ఇంట్లో, పరిసరాల్లో నీరు నిలువుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రతి రోజూ క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని వైద్య అధికారులకు సూచించారు. జ్వరం లక్షణాలు ఉన్న వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా వైద్యాధికారి రజిత, ఇన్చార్జి ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే మా లక్ష్యం

**-పీసీసీ పరిశీలకుల వెల్లడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 19 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ పరిశీలకులు ఫక్రుద్దీన్ చైతన్య కృష్ణారెడ్డిలు సోమవారం అన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసమే గ్రామ శాఖ అధ్యక్షులను మండల అధ్యక్షులను కొత్తగా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు సంస్థ పరంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఈ ఎన్నిక ప్రక్రియను నిర్వహిస్తున్నామని అన్నారు ఏండ్ల తరబడి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తిస్తున్నామని అన్నారు కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను పార్టీపరంగా గుర్తించి రానున్న ఎన్నికలలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన రెడ్డి విద్యార్థులకు సన్మానం

**-రేపా రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 19 :** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఇంటర్ పరీక్షలలో ఎల్లారెడ్డిపేట మండలంలోని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రెడ్డి కమ్యూనిటీ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానం.రేపా రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఎల్లారెడ్డిపేట మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన రేపా ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షులు శ్రీ మోతె దేవిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని ఆ దిశగా నిరంతరం కృషి చేయాలనీ సూచించారు.ముఖ్య అతిధి గా విచ్చేసిన సిరిసిల్ల జిల్లా రెడ్డి సంగం అధ్యక్షులు శ్రీ గుండారపు కిష్టారెడ్డి విద్యార్థులకు విలువైన సూచనలు అందించి రాబోయే రోజులలో అన్ని రకాలుగా సహకారం అందిస్తామని భరోసా కల్పించారు.రేపా ప్రధాన కార్యదర్శి శ్రీ ముత్యాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల శ్రమ ను గుర్తించినపుడు అద్భుత విజయాలు మీ స్వంతం అవుతాయాని తెలిపారు.ఈ కార్యక్రమం లో రేపా సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 19 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ దంపతులు సోమవారం గృహప్రవేశం చేయగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల అధ్యక్షుడు శ్రీ సద్ది లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ షేక్ గౌస్ , జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్ ,డైరెక్టర్ సుడిదీ రాజేందర్ , శ్రీ మేండే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి , గంట బుచ్చగౌడ్ , చిర్రం నాగరాజు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## మంథని ఫీల్డ్ చైర్మన్‌గా నల్లబూగ ఆదాము





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్ గా కాళేశ్వరం పాస్టర్ నల్లబూగ ఆదాము ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వాసాల జీవరత్నం ప్రకటించారు. సోమవారం మంథని మండల కేంద్రంలోని సీయోను చర్చిలో జరిగిన ఫీల్డ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం కే జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా అంకరి కుమార్, సహాయ కార్యదర్శిగా బొల్లి సుదర్శన్, కోశాధికారిగా పాస్టర్ మంథని మార్క్, కార్యవర్గ సభ్యులుగా బూడిద పౌల్, మంథని జకర్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫీల్డ్ సెక్రెటరీ అంకరి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఇండియా మిషన్ నెలకొన్న పరిస్థితుల దృష్ట్య ఐఎంఐ మెయిన్ కమిటీ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సీయోను చర్చి పాస్టర్ దూడ మహేష్, పాస్టర్లు చేకుర్తి చందు, పాగె హనోక్, కలువల సామెల్, అజ్మీరా దయరాజు, బొడ్డు సామెల్, ప్రభుదాస్, గద్దల రాజేష్, వంగరి కోటేష్, కిరణ్ కుమార్ లతోపాటు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వయోవృద్ధులకు డే కేర్ కేంద్రం మంజూరు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం బహుళసేవల డేకేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం వివరాలను వెల్లడించారు.తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేసిన వినతి మేరకు కుటుంబసభ్యులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ఒంటరి జీవితాన్ని గడుపుతున్న వృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా 37 డే కేర్ కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు. పగలంతా వృద్ధులు ఈ కేంద్రాల్లో సేదతీరవచ్చునని,. అటల్ వయో అభ్యుదయ యోజన నిబంధనల



మేరకు ఈ డేకేర్ సెంటర్లు నిర్వహించేందుకు సిద్ధం చేసిన దస్త్రంపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారని,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం అనంతరం ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారని వివరించారు.. వృద్ధుల్లో ఒంటరి భావనను పోగొట్టేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడనున్నాయని,వీటిని వయోవృద్ధుల సంక్షేమ శాఖ నిర్వహించనుందని, నిర్వహణకు ప్రభుత్వం ఏటా రూ.4.61 కోట్లు ఖర్చు చేయనుందని, ఒక్కో కేంద్రంలో50 మందికి సదుపాయాలు... హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, హనుమకొండ జిల్లాల్లో రెండేసి చొప్పున, మిగతా 29 జిల్లాల్లో ఒకటి చొప్పున ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.ఒక్కో డేకేర్ సెంటర్లో 50 మందికి అవసరమైన ఏర్పాట్లు ఉంటాయని,కిచెన్, వైద్యుల గది, విశాలమైన హాల్, క్యారమ్స్, టెన్నిస్, చెస్ వంటి ఆటవస్తువులు, లైబ్రరీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారని, ప్రతివారం రెండుసార్లు వైద్యులతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా ఇస్తారు. ఇక్కడికి వచ్చే వృద్ధులకు రాగి జావ, పండ్లు, పండ్ల రసాలు,ఉప్మా,టీ, బిస్కెట్లు అందించేలా ప్రణాళికలు రూపొందించారని ,ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో డే కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడం పట్ల తమ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ పక్షాన వారికి హరి ఆశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షుడు నక్క ఇంద్రయ్య,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజు ,మహిళా నేతలు కరుణ,విజయలక్ష్మి,రాధ, మంజరి, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి ఆలయంలో కడప ప్రతిష్ఠాపన

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 19 :** శ్రీ లక్ష్మి గణపతి ఆలయ నిర్మాణములో ప్రధాన ద్వారం యొక్క కడప ప్రతిష్టాపన కార్యక్రమం మొట్ట మొదట గిద్దె పెరుమాండ్ల ఆలయంలో పండితుడు శ్రీ రామక శంకర శర్మ మరియు ఆంజనేయ స్వాములు మరియు భక్తుల సమక్షంలో పూజలు అందుకున్నారు అక్కడి గుడి పూజారి మరియు ఆంజనేయ స్వాములకు ఆలాయ ట్రస్టు తరపున ప్రత్యేక ధన్యవాదములు అక్కడి నుండి కడప అలుగునుర్ పాత గ్రామ పంచాయితీ పక్కన గల ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారి శాంతన్ శర్మ మరియు అలుగునుర్ ఆంజనేయ స్వాముల సమక్షంలో పూజలు అందుకొని భజనల ద్వారా యాత్ర మొదలై మహిళామనుల మంగళ హారతులతో పుష్పాలతో స్వాగతించారు పెద్దమ్మ దేవాలయంలో టెంకాయ సమర్పించుకొని అలుగునురు చౌరస్తా వద్ద ఆంజనేయ స్వాములు మరియు భక్తులు నృత్యాలతో పెద్ద పానది గుండా చావట్ల మైసమ్మకు టెంకాయ సమర్పించుకొని శ్రీ శివంజనేయ లక్ష్మి నరసింహ ఆలయ ప్రాంగణంకు చేర్కొని పూజారి శ్రీనివాస్ మరియు ఆంజనేయ స్వాములు మరియు భక్తుల మధ్య పూజలు అందుకొని ఎల్లమ్మ దేవాలయం చేరుకొని అక్కడ టెంకాయ సమర్పించుకొని బయలుదేరి గ్రామ దేవత పోచమ్మ దేవాలయంలో టెంకాయ సమర్పించుకొని శ్రీ లక్ష్మి గణపతి ఆలయ ప్రాంగణం చేరుకొని ఆంజనేయ స్వాముల చేతులమిదిగా భక్తుల



హర్షధ్వణాల మధ్య బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ వేద పండితులు మరియు శాంతన్ శర్మ మరియు వేణు గోపాల్ శర్మ సహాయకులు శ్రీనివాస్, సత్తయ్య మరియు పెద్దలు పిల్లలు వృద్ధులు మహిళామణులు సమక్షంలో కడప ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది తదుపరి పండితుల ఆశీర్వచనలు తీస్కొని తీర్థం ప్రసాదములు స్వీకరించనైనది తదుపరి 21 సంవత్సరాల నుండి పడుకొని ఉన్న లక్ష్మి గణపతి విగ్రహం ను గర్భగుడి సింహాసనం మీద ఆశీనులయ్యారు.

# రాజన్న సన్నిధిలోని గోశాలకు గడ్డి కట్టలు తరలింపు

**-మూగ జీవాల గురించి ఆలోచించిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ కు అభినందనలు -**
**మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గోకులనగర్ కి చెందిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ తన పొలం లోని గడ్డిని కట్టలుగా చేసి తన స్వంత ఖర్చులతో ట్రాక్టర్ లో లోడ్ చేసుకొని వేములవాడ లోని రాజన్న సన్నిధిలోని గోశాలకు వెళ్తున్న వాహనాన్ని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ప్రారంభించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ వేములవాడలో గోశాలలో గోవులకు తిండి లేక ఇబ్బంది పడుతున్నట్టు గతంలో చూసాము గత సంవత్సరం పోషణ భారంతో ఆవులను రైతులకు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది.రైతులు పొలాల్లో గడ్డి కలబెట్టకుండా గోశాలకు పంపాలని విజ్ఞప్తి చేస్తూ గతంలో వచ్చిన వార్తలను చూసి చలించిన శీలం సంధ్య మల్లేష్ యాదవ్ దంపతులు తమ వంతుగా మూగ జీవాల గురించి ఆలోచించి గోశాలకు తన స్వంత ఖర్చులతో గడ్డి కట్టలను తీసుకొనివెళ్తునందుకు గ్రామ ప్రజలతో పాటు అభినందిస్తూ వేములవాడ రాజన్న ఆశీస్సులు వారి కుటుంబానికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య,కొట్టే రమేష్,గోవింద్, వొడితల శ్రీనివాస్,యాదగిరి ఓదెలు,దేవులపల్లి శంకర్,పడాల ప్రసాద్, వోడితల రవి,ఉదురుకోట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ఎండపల్లి, మే 19 :** అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎండపెల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైనా లబ్ధిదారులకు 27,87,500 రూపాయల విలువ గల 96 చెక్కులను మండల అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్, ఎండపల్లి ఎంపీడీఓ లు వెంకటేశ్వర్ రావు,నరేష్ కుమార్, స్థానిక ఎమ్మార్వో అనిల్ కుమార్,వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి గోపిక,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్ర,సాంకేతిక రంగాల్లో విద్యార్థులు రాణించాలి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 19 :** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబా పూలే పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ గది నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర, సాంకితేక రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఈ సైన్స్ ల్యాబ్ ను ఉపయోగించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోనిలక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గవ్వ రాజేందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్. కొండల్ రావు, మాచర్ల అంజయ్య, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, రమేశ్, అట్ల అనిల్, సమద్,మధు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ 19 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి పెళ్లి రోజును పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు మధుకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మోలుమురీ శ్రీనివాస్ మరియు డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమంలో చేయడం జరుగుతుందని తెలిపారు.ఈరోజు డైరెక్టర్ మధుకర్ రెడ్డి తమ సంతోషకరమైన సమయాన్ని ఒక పెద కుటుంబానికి సహాయం చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మోహన్, తీగల శ్రీధర్, అసం రాజు, నాంసాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు ముస్తాబైన కొండగట్టు

**-కొండగట్టులో నేటి నుండి హన్మాన్ పెద్ద జయంతి**
**-మూడు రోజుల పాటు ఉత్సవాలు**
**-తరలిరానున్న లక్షలాది మంది అంజన్న దీక్షాపరులు**
**-ఉత్సవాలకు అంకురార్పన చేసిన అర్చకులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 19:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి దేవస్థానంలో నేటి నుండి హన్మాన్ పెద్ద జయంతి ఉత్సవాలు మూడు రోజుల పాటు ఆలయ అధికారులు నిర్వహించను న్నారు. వైశాజ బహుళ దశమి రోజున ప్రతి సంవత్సరం కొండగట్టులో హన్మాన్ పెద్దజయంతి నిర్వహంచడం ఆచారంగా వస్తుంది. దీనిలో భాగంగా ఈ యేడు వైశాఖ బహుళ దశమి రోజైన 22న హన్మాన్ పెద్ద జయంతిని నిర్వహిం చనున్నారు. ఈ ఉత్సవాలు నేటి నుండి 22 వరకు నిర్వహిస్తారు. పెద్దజయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి క్రియాహ్ని త్రికుండా త్మక యజ్ఞాన్ని శాస్త్రోకంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు సోమవారం సాయంత్రం యాగశాల శు ద్ధి చేసి పుణ్యాహవదనం చేసి ఉత్సవాల కు అంకురార్పన చేసి అఖండ దీప స్థాపన చేశారు. ఉత్సవాల సందర్భంగా మాల విరమణ కోసం లక్షలాదిగా తరలివచ్చే అంజన్న దీక్షాస్వాముల కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**పూజాకార్యక్రమ వివరాలు..**

మొదటి రోజు ఉదయం స్వస్తి క్వచనము, రక్షాబంధనము,ఋత్విక్ వరణము,అరుణి మథనము, దేవతా హ్వానము, ఉత్సవ మూర్తుల యాగశాల ప్రవేశము, స్థాపిత దేవతారాధన,అగ్ని ప్రతిష్ట, హవనము,స్వామివారికి అభిషేకాలు,సహస్ర నామార్చన. సాయంత్రం విష్ణసహస్రనామ పారాయణము,స్థాపితదేవతారాధన, బలిహరణము,సుందరాకండ పారా యణము,అమ్మవారి సహస్రమామ కుంకుమార్చన, బలిహరణము, మంత్రపుష్ప నివేదన. రెండో రోజు బుధవారం స్థాపిత దేవతారాధన, హెూమం,సుందరకాండ పారాయణము, పంచామృతాభిషేకం,సహస్రనామార్చన, మహానివేదన,సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణము, అమ్మ వారికి కుంకుమార్చన, పుష్పాలతో సహస్రనామార్చణ,స్థాపిత దేవతారాధన. గురువారం స్వామి వారి జయంతి రోజైన గురువారం ఉదయం 3 గంట లకు ఆలయ శుద్ధి చేసి ఆరు గంటలకు ద్రావిడ ప్రబంధ పారాయణాలు చేసిన అనంతరం, తొమ్మది గంటలకు విశేష అభిషేకము,తులసీ దళార్చన చేసి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలం కరణ,సహస్ర నాగవెల్లి అర్చన, హెూమము, మహా పూర్ణాహుతి, స్వపన తిరుమంజనము,ఉయ్యాల సేవ, తీర్థప్రసాద వితరణ.సాయంత్రం ఆరాధన,సామూహిక విష్ణు సహస్రనామ పారాయణము,అమ్మవారికి కుంకు మార్చన,అమ్మవారికి ఓడిబియ్యం పోసి సహస్ర దీపాలంకరణ అనంతరం ఉత్సవ మూర్తులను గరుడవాహన సేవ చేయనున్నారు.

**లక్షలాదిగా తరలిరానున్న దీక్షాపరులు...**

పెద్ద జయంతి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర,చత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి లక్షలాది మంది అంజ నేయ స్వామి దీక్షాపరులు కొండగట్టుకు వస్తుంటారు. ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల నలుమూలల నుండి అంజనేయ స్వామి దీక్షాపరులు ఎండను సైతం లెక్కచేయక పాదయాత్రగా తరలి వచ్చి తాము ఎంతో నియమనిష్టలతో స్వీకరించిన మండల, ఉప మండల, 11రోజులు,ఐదు రోజులు స్వామి దీక్షలను అంజనేయ స్వామి సన్నిధిలో విరమిస్తుంటారు.

**ముస్తాబైన అంజన్న కొండ....**

అంజనేయ స్వామి పెద్ద జయంతి వేడుకలకు కొండగట్టు అంజనేయ స్వామి క్షేత్రాన్ని ఆలయ వర్గాలు సుందరంగా ముస్తాబు చేశారు. ఎప్పటిలా కాకుండా ఈ మారు ఆలయానికి రూఫ్ లైటింగ్, వివిధ రకాల రంగుల్లో ఆలయం దేదీప్య మానంగా వెలిగిపోతుంది. లక్షలాదిగా తరలివచ్చే అంజనేయ స్వామి దీక్షా పరులు, భక్తుల కోసం ఆలయ అధికారులు గత నెలలో జరిగిన చిన్నహన్మాన్ జయంతికి చేసిన బారికేడ్లు, క్యూ లైన్ల నిర్మాణం, చలువ పందిల్లు, చలివేంద్రాలు వంటి ఏర్పాట్లనే కొనసాగిస్తున్నారు. ప్రధానాలయంతో పాటు ఉపాలయాలకు సైతం రంగులు వేసి విద్యుత్ దీపాలను అలంకరిస్తు న్నారు.గుట్ట కింద జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారి, జేఎన్టియు-కొండగట్టు మార్గాల్లో, వై జంక్షన్ వద్ద స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. భక్తుల వాహనాల కోసం బొజ్జపోతన, జెఎన్టియు, బృందావనం, కొండగట్టు గుట్ట కింద రెండు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. బొజ్జ పోతన చెక్ పోస్టు నుండి ఆలయం వరకు భక్తులను ఉచితంగా తీసుకెళ్లేందుకు ఆర్టీసీ వారు బస్సులను ఏర్పాటు చేశారు.చలివేం ద్రాలు ఏర్పాటు చేసిన స్థలాల్లో భక్తులు సేదతీరేందుకు, స్నానాలు చేసేందుకు వీలుగా చలువ పందిట్లు, నీటి వసతిని ఏర్పాటు చేశారు.మొబైల్ చలివేంద్రాల ను సైతం ఏర్పాటు చేశారు. దర్శనం, కళ్యాణ కట్ట, మాల విరమణ, ప్రసాద విక్రయాల కౌంటర్ల వద్ద, టికెట్ కౌంటర్ల వద్ద అధికారులు క్యూ లైన్లను, బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. పుష్కరిణి వద్ద భక్తుల కోసం షవర్లను అమర్చారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు ఆర్జిత సేవలను నిలిపి వేసిన దేవస్థానం వారు, భక్తులను ఉల్లాసపర్చేందుకు వాహనపూజా స్థలంలో ప్రత్యేకంగా వేదికను ఏర్పాటుచేసి పలు21 బృందా లు,800 మంది కళాకారులతో సంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. మూడు లక్షల లడ్డూలు తయారు చేసిన అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు.

**వాహన పూజా స్థలం నుండి వై జంక్షన్ వరకు టెంట్లు......**

హన్మాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు ఆలయ ఇఓ శ్రీకాంత్ రావు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలి వచ్చే దీక్షా స్వాముల కోసం ఇప్పటికే చలువ పందిల్ల నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. కాలి నడకన వచ్చే దీక్షాపరుల కోసం ఈ ఏడాది ఇఓ ప్రత్యేక ఏర్పాటు చేశారు. వై జంక్షన్ నుండి వాహన పూజా స్థలం వరకు మొత్తం టెంట్లు వేయిస్తున్నారు. అనంత దూరాల నుండి కాలినడకన వచ్చే దీక్షా స్వాములకు ఎండ తగులకుండా సేద తీరేందుకు టెంట్లు, చలువ పందిల్లు ఎంతో ఉపకుయక్తంగా ఉంటాయి.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**-భూభారతి సమస్యలు పరిష్కరించాలి**
**-ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 19 :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు.మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు,ఉప ఆరోగ్య కేంద్రాలు,వెటర్నటీ దవాఖా నాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## భక్తుల తాకిడితో కుంభమేళాను తలపిస్తున్న కాళేశ్వరం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం ఘాట్) మే 19 :** మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం లో గల సరస్వతి పుష్కరాలకు భక్త జనం తండోపతండాలుగా వస్తూ మరో కుంభమేళాను తలపించింది.

**సోమవారం ఉదయం నుండే**

పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటుంన్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుంటున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్ర మయంగా మారాయి. ఇది కుంభ మేళాను తలపించేలా ఉంది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాం తంగా కొనసాగుతున్నాయి.జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలంచారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.



## ప్రొఫెసర్ ఖాసింను అరాచక మూకల నుండి రక్షించండి





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 19 :** తెలంగాణ ప్రజా స్వామిక రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ ఖాసీంను ఏబీవీపీ అరాచక మూకల నుండి రక్షించాలని రాష్ట్ర అధ్యక్షుడు మూడిమడుగుల మల్లన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజయ్యలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.దేశంలో నెలరోజుల కాలంలో మధ్య భారతంలో 500 మంది ఆదివాసులను చంపిన బిజెపి ఆర్ఎస్ఎస్ నరేంద్ర మోడీ అమిత్ షా లు , ఆదివాసుల హత్యాకాండలు ఆపండి శాంతి చర్చ జరపండి అని ప్రొఫెసర్ ఖాసీం భారతదేశ పౌరుడిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది అని పేర్కొన్నారు , ఈ విషయాన్ని పెద్ద నేరంగా భావించి ఏబీవీపీ నాయకులు ఖాసీంను ఎక్కడున్నా హత్య చేస్తామని బహిరంగంగా తెలంగాణ తెలుగు రాష్ట్రాల ప్రజలు భారత ప్రజలు చూస్తుండగా పట్టపగలు రెచ్చిపోయి ఉగ్ర ఆవేశారుతో మాట్లాడుతున్న బిజెపి అనుబంధ సంఘాలు , వీరిపై హత్య చేయడం కోసం ప్రయత్నిస్తున్న నేరం కింద కేసులు నమోదు చేయాలని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి డిమాండ్ చేశారు. ఖాసీంకు ఎలాంటి నష్టం జరిగిన దానికి పూర్తి బాధ్యత కిషన్ రెడ్డి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు ! బిజెపి అనుబంధ సంఘాలు ఆఫ్ఘనిస్తాన్ తాళి బాండ్ల లాగా వ్యవహరిస్తారు ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ సంఘాలను వెంటనే నిషేధించండి లేకపోతే తెలంగాణలో శాంతి భద్రతల సమస్య సృష్టించే అవకాశం ఉంది అని అన్నారు !